# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

5 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 169

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

- తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు
- హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్


**హైదరాబాద్,**
పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా -మిగతా 2 లో

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం




- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

**పెద్దపల్లి,**
తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా -మిగతా 2 లో



## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

- సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం


**శ్రీహరికోట,**
పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా -మిగతా 2 లో



## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

- రాహుల్ ప్రియాంక జర్నీకి అడుగడుగునా ఆటంకం
- ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా ట్రాఫిక్ జామ్
- రాజధాని నలుమూలల భద్రత కట్టుదిట్టం
- మీరాట్ ఎక్స్ప్రెస్ హైవేపై నిలిచిన వాహనాలు
- ఓ ప్రార్థన మందిరంలో సర్వే వద్దంటూ
- ఘర్షణలు అల్లర్లలో ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. -మిగతా 2 లో



## హైడ్రా మరో కీలక నిర్ణయం

- ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరణ
- వచ్చే ఏడాది నుంచి ప్రారంభం

**హైదరాబాద్,**
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం -మిగతా 2 లో

# జాబ్ క్యాలెండర్ జాడ లేదు.

- కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుంది
- రేవంత్ సర్కార్ కు కేటీఆర్ హెచ్చరిక
- ఏడాది కాలంలో యువ వికాసం కాదు విలాపమే
- టిఆర్ఎస్ హయాంలోని జాబ్స్ తామే ఇచ్చినట్టు గొప్పలు
- కాంగ్రెస్ హయాంలో ఇచ్చింది కేవలం 12 వేల ఉద్యోగాలే
- ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్




**హైదరాబాద్,**
గతంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేసన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో యువతకు లభించింది వికాసం కాదని విలాపమే అని అన్నారు. -మిగతా 2 లో



## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

- వీడిన ఉత్కంఠ..
- అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్
- నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం

**ముంబయి,**
మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. -మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

- ములుగు జిల్లాలో భారీ భూకంపం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత
- తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం
- ఏపీ, తెలంగాణలో పలు జిల్లాలో కంపించిన భూమి
- మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు

**హైదరాబాద్,**
బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. -మిగతా 2 లో

## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకూ రూ.2500 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గత 12 నెలల కాలానికి సంబంధించి లెక్కగట్టి బాకీపడ్డ రూ.30 వేలను మహిళల ఖాతాలో వేయాలని కోరారు. తెలంగాణ -మిగతా 2 లో



## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

**ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది**

**న్యూఢిల్లీ,**
గత కొన్ని రోజులుగా తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించింది. రాజధాని ప్రాంతంలో బుధవారం గాలి నాణ్యత కాస్త మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది. -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి తరువాయి)

యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

(మొదటి తరువాయి)

పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్ధిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరపు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్ష్యల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్

(మొదటి తరువాయి)

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు. అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫఢ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం.

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

(మొదటి తరువాయి)

కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం . గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి.

## ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 ఇవ్వాల్సిందే

తల్లి రూపురేఖలు మార్చడం కాదు..మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల తెలంగాణ జాగృతి నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఒక్క ప్రాజెక్టులో కూడా చెంచెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నాగార్జునసాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపి మన నీళ్లను మనకు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లను తరలించుకుంటూ పోతుంటే సీఎం తనకేం పట్టనట్టు ఉంటున్నారని విమర్శించారు.

## పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

(మొదటి తరువాయి)

వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

## సంభాల్ టూర్ లో ఉత్కంఠ

(మొదటి తరువాయి)

ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

## జాబ్ క్యాలెండర్ జాడ లేదు.

(మొదటి తరువాయి)

ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పబ్లిసిటీ చేసుకుంటుందని కేటీఆర్ మండిపడ్డారు. 55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి మాటలు చెబుతుందని విమర్శించారు. ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే అని హెచ్చరించారు. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ జాడ లేదు.. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ ఉందని వివరించారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. నిజం నిప్పులాంటిదని.. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుందని స్పష్టం చేశారు. జాగో తెలంగాణ యువత అని పిలుపునిచ్చారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

బుద్ధభవన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు ఇవ్వొచ్చని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. నగరంలో చెరువుల సంరక్షణ కోసం కొంత మందికి ఇబ్బంది అయినా, కఠిన నిర్ణయాలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం (నవంబర్ 03) పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో మాట్లాడిన ఆయన, జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని తెలిపారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు స్పెషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని, దాని ద్వారానే ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువులో కలుస్తున్నాయని వివరించారు.

## ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

(మొదటి తరువాయి)

దీన్ని మోడరేట్ కేటగిరీ కింద సూచిస్తారు. కాగా, 20 రోజుల క్రితం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్‌ను తాకి ప్రమాదకర స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఈ వారం మరింత తగ్గుముఖం పట్టింది. ఆదివారం 285, సోమవారం 273గా నమోదైన ఏక్యూఐ లెవల్స్.. మంగళవారం 268 వద్ద నిలిచిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంకాస్త మెరుగుపడటంతో రాజధాని వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఢిల్లీలో ఇవాళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సీజన్ సగటు కంటే 2.5 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ ఉదయం 8:30 గంటల సమయంలో ఢిల్లీలో తేమ స్థాయి 68 శాతంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఆదర్శ పాఠశాలలో సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు





### -విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం
### -షీ టీం ఎస్సై సునంద

**కేసముద్రం,డిసెంబర్ 4, (తరంగాలు)**
మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల నందు షీ- టీం,భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ- టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు.పాఠశాలలో కానీ,బయట కానీ,ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన,వేధించి ఇబ్బంది కలిగించిన,లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన,తమకు ఫిర్యాదు చేయాలని,విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని,మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు.మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని తెలిపారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా( టీ - సేఫ్ ) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని,ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని,అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని,వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.విద్యార్థినిలపై అసంఘీక కార్యకర్తల పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎలాంటి సమస్య అయినా బాధితులు డయల్ 100 కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ,సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు.ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నవీన్ అధ్యాపక సిబ్బంది,వీరబాబు సోమయ్య చంద్రశేఖర్ రూపులాల్ పిడి లలిత శ్వేత ప్రవళిక సురేందర్,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్ ఏ హెచ్ టి యు సుప్రజ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ 7న జాతికి అంకితం...





### -సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 4(తరంగాలు):**
దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఈ నెల 7న రెండో యూనిట్ విద్యుదుత్పత్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తిని ప్రారంభిస్తాం. 2025 మే నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేయడానికి ప్లాంట్ పూర్తి చేస్తాం. విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది, అని అన్నారు.ఇది కాక, కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే ఈ ప్లాంట్ పనులు వేగంగా సాగుతున్నాయని, నాణ్యమైన విద్యుత్తును అందించే దిశగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా ముద్రవేసే కృషి కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం
# ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 4(తరంగాలు):**
అడవీదేవులపల్లి మండల కేంద్రంలోని శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వర్ రావు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివయ్య మాల ధరించిన స్వాములకు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, అడవీదేవులపల్లి మండల పరిధిలో ఉన్న స్వాములు అందరూ ఈ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వాదాలు అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం భక్తి భావం కలిగించే దిశగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొని మద్దతు తెలిపారు.

## నూతన గ్రామా పంచాయతీ కార్యాలయం ప్రారంభించిన మురళీ నాయక్



**కేసముద్రం, డిసెంబర్ 4, (తరంగాలు)**
ఇనుగుర్తి మండల కేంద్రంలో రాము తండా గ్రామపంచాయితీలో నూతన గ్రామా పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాము తండా గ్రామ పంచాయతీగా కావాలని కోరుకున్న వ్యక్తిలో మొదటి వ్యక్తిని నేను అని అన్నారు.రానున్న రోజులలో జరిగే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరైతే నియమిస్తారో అతన్ని గెలిపించి నాకు బహుమతిగా అందించాలని తెలియజేశారు.అదేవిధంగా రాము తండా ను అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి,ఎంపీఓ హరిప్రసాద్ రావు,మండల పార్టీ అధ్యక్షులు కోరెల్లి సతీష్,మాజీ మండల్ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్,మాజీ ఎంపిటిసి భద్రమ్మ ,మీటు నాయక్,మండల నాయకులు,గ్రామ అధ్యక్షులు,గ్రామ నాయకులు యూత్ నాయకులు ,అధికారులు ,కర్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 వ రోజుకు చేరిన అన్న ప్రసాద వితరణ..



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 4(తరంగాలు):**
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను బుధవారం పూజా కార్యక్రమంలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య,స్వామి వారి పూజలో పాల్గొని అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు సుమారు 2000 మంది అయ్యప్ప స్వాములు మరియు శివ స్వాములు ఆంజనేయ స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,బండారు కుశలయ్య గుడిపాటి నవీన్ మరియు గంట సంతోష్ రెడ్డి గార్ల మరియు నేతాజీ కూరగాయల మార్కెట్ వారి సహకారంతో నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, 25 వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, సుబ్బారెడ్డి, గుండా నాగరాజు మారుతి వెంకట్ రెడ్డి, లవ ప్రసాద్ నగేష్ మిత్ర నరసింహారావు హరీష్ నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.


## మదీనాగూడలోని శ్రీ చైతన్య కాలేజి గుర్తింపు రద్దు చేయాలి

### -విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినులకు అసభ్యకర
### -మెసేజ్ లు పంపడం దుర్మార్గమైన చర్య......లింగంగౌడ్




**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 4(తరంగాలు):**
మదీనాగూడ లోని శ్రీ చైతన్య కాలేజీలో పనిచేసే వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినులకు అసభ్యకర మెసేజ్ లను స్నాప్ చాట్ లో పంపిస్తూ మానసికంగా వేధిస్తు శు నాకనందం పొందుతున్న అతనిని అరెస్ట్ చేసి,కళాశాల గుర్తింపు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ కాలేజీల ఒత్తిడికి తట్టుకోలేక అనేకమంది మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆ సంఘటనలు మరవక ముందే మదీనాగూడ భారతి భవన్ శ్రీ చైతన్య కాలేజీలో అమ్మాయిలను వేధించిన సంఘటన జరగడం దురదృష్టకరం.విద్యాబుద్ధులు నేర్పిస్తూ కంటికి రెప్పలా కాపాడుతూ గొప్ప ప్రయోజకులను చేయాల్సిన అధ్యాపకులే సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తూ అసభ్యకరమైన మెసేజ్ లను స్నాప్ షాట్ లో పంపడం చాలా దుర్మార్గమైన సంఘటనని అన్నారు.వేంటనే అతనిని అరెస్టు చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, గోదా రవికుమార్, బండి నరేష్

# సింగరేణి పర్సనల్ మేనేజర్ గా కొయ్యడ ఉదయ్ కుమార్



**రఘునాథపల్లి,డిసెంబర్,4 (తరంగాలు)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం సింగరేణి పర్సనల్ మేనేజర్ గా కొయ్యడ ఉదయ్ కుమార్ అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్నారు.జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ఉదయ్ కుమార్ కు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కోల్ ఇండియా కంపెనీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకున్నరు.ఈ సందర్భంగా కొయ్యడ ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి, కొయ్యడ పృథ్వి, కొయ్యడ ప్రణయ్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

# హనుమకొండలో ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు

**తుంగపాడు మోడల్ కాలేజ్ విద్యార్థిని ఎల్. లావణ్య విజయం**



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 04(తరంగాలు):**

వరంగల్ హనుమకొండలో ఈనెల 2 నుంచి 4 వరకు జరిగిన ఎస్జీఎఫ్ బాలికల అండర్-17,అండర్-19 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో తుంగపాడు మోడల్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని ఎల్. లావణ్య బ్రాంజ్ మెడల్ గెలుచుకుని ఘనత సాధించారు.లావణ్యను నల్గొండ జిల్లా పోస్ట్ ఆఫీసర్ కుంభం నరసింహారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ కోచ్ ఈ.రవీందర్ గౌడ్, నజీరుద్దీన్ పాల్గొన్నారు. లావణ్య విజయంపై ఆమె తల్లిదండ్రులు, మోడల్ కాలేజ్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.లావణ్య విజయం ఆమె కృషి, పట్టుదలకు నిదర్శనం అని కోచ్ రవీందర్ గౌడ్ ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో ఆమె ప్రదర్శన మరింత ఉన్నత అవకాశాలను తెరలు తెరుస్తుందని భావిస్తున్నారు.

# చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి నయీమ్



**చెన్నూర్, డిసెంబర్ 04 (తరంగాలు)**

చెన్నూరు నియోజకవర్గ మందమర్రి పట్టణం ఊరు మందమరి కి చెందిన ఎండి నయీమ్ ఈరోజు వెలువడినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఇది వరకు ఎండి నయీం మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా సేవలు చేయడం జరిగింది, చెన్నూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో మరియు పెద్ద పల్లి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎనలేని సేవలు కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి నయీం మాట్లాడుతూ నా ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ముఖ్యంగా గత ఐదేళ్ల నుండి చెన్నూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుతూ.. ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని బ్రతికించిన పీసీసీ మెంబర్ నూకల రమేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎంతమంది ఆటంకం కలిగించిన కూడా, గెలవాలని మరియు గెలిపించాలని, నూకల రమేష్ గారి పట్టుదల వారు చేసిన కృషికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, సంక్షేమ పథకాలను చెన్నూరు నియోజకవర్గం లో ప్రతి బూతుకు, ప్రతి ఇంటికి వెళ్లేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# ముగిసిన సీపీఎం జిల్లా మహాసభలు

**-ఉత్సహాభరితంగా సాగిన సభలు**

**-కార్యకర్తల్లో ఉత్సవం.. పార్టీ నిర్మాణం పై దిశ నిర్దేశంపండుగల సాగిన పార్టీ మహాసభలు**




**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 4(తరంగాలు):**

సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభలు నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మూడు రోజులపాటు ఉత్సాహాభరితంగా సాగి ముగిశాయి. తొలిరోజు సోమవారం హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్పి క్యాంపు వరకు వేలాదిమందితో మహా ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర చొక్కాలు, ఎర్ర శారీలతో వాలింటర్లు ప్రత్యేక ఆకర్షనంగా నిలిచారు. ఎన్ఎస్పి క్యాంపులో జరిగిన భారీ బహిరంగ సభకు వేలాదిమంది హాజరయ్యారు. ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాల గురించి వివరించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సమాజానికి ఎర్ర జెండా ఎంతో అవసరమో కులంకుశంగా వివరించి ప్రజల్లో అవగాహన కల్పించారు. బహిరంగ సభ అన్ని వర్గాల ప్రజల్లో ఒక చర్చంశానియంగా మారింది. మంగళవారం, బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్లో జరిగిన ప్రతినిధుల సభలు పండుగ వాతావరణం లో సాగాయి. మొదటిరోజు మంగళవారం పార్టీ జెండాను సీనియర్ నాయకులు అచ్చాలు ఆవిష్కరించగా అధ్యక్ష ఉపన్యాసం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేశారు. జిల్లాలో పార్టీస్థితిగతులు చేపట్టిన ఉద్యమాలు భవిష్యత్తు ఉద్యమాలు గురించి వివరించారు. ప్రారంభ ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర రాజకీయాలను వివరించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, బలాబలాలు వివరించి పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలను దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రతినిధుల సభకు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. అదే విదంగా ట్రాప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడారు. అంతకుముందు అమర వీరులకు నాయకులకు పూలమాలు వేసి నివాళులర్పించారు. భోజన విరామం తర్వాత మండలాల వారిగా గ్రూప్ చర్చలు నిర్వహించారు. అనంతరం కార్యదర్శి నివేదికపై అభిప్రాయాలు సేకరించారు. ఆయా మండలాల్లో చేపట్టిన ఉద్యమాలు, పార్టీ పరిస్థితి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన కార్యక్రమాలను నాయకత్వా దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ప్రజాసంఘాల పనితీరును కూడా ఆయా సంఘాల బాధ్యులు వివరించారు. అనంతరం ప్రతినిధులు ఇచ్చిన ప్రశ్నలకు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకులు ఎస్. వీరయ్య ప్రతినిధిని ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం సూచనలు చేశారు. అదేవిధంగా కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, పోతినేని సుదర్శన్ మాట్లాడారు. 41 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిని, నూతన కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకొని మహాసభలు ముగిసినట్టు ప్రకటించారు. మూడు రోజులు సాగిన ఈ మహాసభలు పండగ వాతావరణం లో జరగగా కార్యకర్తలు నూతన ఉత్తేజ నిండుతుంది. మహాసభల స్ఫూర్తితో పార్టీ నిర్మాణానికి బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేస్తారని మాహసభ ఆశాభావం వ్యక్తం చేసింది.

# పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కలిగించాలి






**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రఘునాథపల్లి,డిసెంబర్,4 (తరంగాలు)**

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ట్రైనీ ఐ. పి. ఎస్ మానాన్ భట్ స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీం శర్మ , ఎస్. ఐ నరేష్, ట్రైనీ ఎస్. ఐ సోనితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల పరిస్థితులపై బత్తుల లక్ష్మారెడ్డి ఆగ్రహం

**-వెంటనే చర్యలకు ఆదేశాలు**





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 4(తరంగాలు):**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్ని విభాగాల అధికారులు, ఎమ్ఇఒలు,గురుకులాల ప్రిన్సిపల్స్ తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ హాస్టల్స్ పై ప్రత్యేక పరిశీలన చేయాలని, విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందించడం, అవసరమైన పుస్తకాలు సమయానికి అందించడంలో నిర్లక్ష్యం చూపించవద్దని స్పష్టంగా పేర్కొన్నారు.సరైన ఆహారం లేకపోయినా, పరిశుభ్రత లోపించినా బాధ్యులను క్షమించేది లేదు. వెంటనే చర్యలు తీసుకోవాలి, అని బలంగా హెచ్చరించారు. ఈ సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్ఆర్ఒ, ఎమ్పిడిఒలు, ఎమ్ఇఒలు, గురుకులాల ప్రిన్సిపల్స్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల పెంపు మా ప్రాధాన్యమైంది, అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశం విద్యార్థుల సంక్షేమానికి మరింత పురోగతిని తీసుకురాగలదని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# యశోద హాస్పిటల్ ద్వారా అరుదైన వైద్య చికిత్స






**– ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోదా హాస్పిటల్స్ ఎండి,డి ఎం(పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్, గోల్డ్ మెడలిస్ట్)డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం ఖమ్మంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. డాక్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.... మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన శ్రీనివాస్ వెంకటిని ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ అనే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు యశోదా హాస్పిటల్ కు వెళ్లాడు. వెంటనే స్పందించిన డాక్టర్ బాలసుబ్రమణ్యం అతన్ని అబ్జర్వేషన్ లో పెట్టి పర్యవేక్షించారు.యశోదా హాస్పిటల్స్‌లో చేరినప్పుడు, రోగి అత్యవసర పరిస్థితిలో ఉండి,ఊపిరితిత్తుల ఆక్సిజన్ అత్యధికంగా అవసరం ఉన్నది కనుక వెంటనే ఐసీయూ లో ఉంచి డాక్టర్ విశ్వేశ్వరన్, సుబ్రహ్మణ్యం బృందం తీవ్రమైన చికిత్స అందించారు.వెంటిలేటర్ మద్దతులో ఉన్న రోగి,నిపుణుల పర్యవేక్షణలో కోలుకున్నాడు. చివరకు వెంటిలేటర్,ఆక్సిజన్ లేకుండా రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయగలిగాడు.ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ ఐ ఎల్ డి అనేది తీవ్రమైన ప్రాణాంతక పరిస్థితి కావడం వల్ల దీని నిర్వహణ కోసం నిపుణుల వైద్య అవసరమయింది.గతంలో ఇది మానవికంగా నియంత్రించలేనిది గా భావించబడింది.కానీ ఇప్పుడు సమయానికి గుర్తింపు,సమర్థవంతమైన వైద్యంతో దీన్ని బాగా నియంత్రణ చేయవచ్చు అన్నారు. బ్రాంకోస్కోపీ ,క్రయోలంగ్ బయోప్సీ వంటి ఆధునిక పరికరాలతో ఐ ఎల్ డి ను నిర్ధారించవచ్చు అన్నారు.ఆక్సిజన్ అవసరమయ్యే ఐ ఎల్ డి రోగుల కోసం ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలు కొత్త జీవితం ఇవ్వగలవన్నారు. యశోదా హాస్పిటల్స్ పరిమితి కలిగిన రోగులకు ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలను నిర్వహించి, నూతన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రావీణ్యం కలిగి ఉందన్నారు. ఇలాంటి వ్యాధి సమస్య ఉన్నవారు ఎవరు కృంగిపోకుండా ఉండాలన్నారు. అలాంటివారు మా యశోద హాస్పిటల్ను సందర్శిస్తే తగిన విధముగా మేము ట్రీట్మెంట్ చేస్తామన్నారు.

# కారును ఢీ కొట్టిన ట్రాక్టర్, ఒకరు మృతి...

**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 4(తరంగాలు):** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని కీర్తి రైస్ మిల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షేక్ నసీర్ (42) తండ్రి నాగులు మీరా, వృత్తి వ్యాపారిగా ఉన్న నసీర్ తన మిత్రుడు నాగభైరవు వీర సీతారామరాజు (తండ్రి వెంకటేశ్వర్లు)తో కలిసి ఎపి28 డీఎన్ 1332 నంబర్ గల కారులో గుంటూరు ప్రయాణమవుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో వారి కారు కీర్తి రైస్ మిల్లు వద్దకు చేరుకునే సమయానికి TS 05 ఈఎఫ్ 5370 TS 05 ఈపి 5369 నంబర్లున్న ట్రాక్టర్ను దీరావత్ సురేష్ (తండ్రి సైదా) నిర్లక్ష్యంగా నడిపి, హెచ్చరికలు లేకుండా రోడ్డు మధ్యన ఎడమవైపు తిప్పాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగాన్ని కారు ఢీకొనగా, కారు ఎడమవైపున కూర్చున్న నసీర్ ఎడమ



కంటి పై భాగంలో తీవ్ర గాయాలు పొందాడు.తక్షణమే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ మెరుగైన చికిత్స కోసం నల్గొండకు తీసుకువెళు తుండగా మార్గమధ్యంలోనే నసీర్ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి ఒక భార్య, ఇద్దరు కూతుర్లు



సంతానంగా ఉన్నారు. ప్రమాదంపై మృతుడి అన్న షేక్ నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ ప్రమాదంపై విచారణ చేస్తున్నారు.

## కిలాషాపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి





**రఘునాథపల్లి, డిసెంబర్,4 (తరంగాలు)** రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగది శుభ్రత, స్టోర్ రూంలో భద్రపర్చిన సామాగ్రిని,తరగతి గదులు స్వయంగా తిరుగుతు పరిశీలించారు.తదనంతరం పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా చదువుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇక్కడే మధ్యాహ్న భోజనాన్ని కొద్దిగా రుచి చూసి భోజనాన్ని బాగా రుచిగా వండుతున్నారని నిర్వహకులను ప్రశంసించారు.విద్యాశాఖాధికారి సందర్శన సమయంలో వారి వెంట జిల్లా అధికారి GCDO-గౌసియా బేగం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, సి.ఆర్.పి శ్రీనివాస్ అదే విధంగా పాఠశాల CRTS బృందం మరియు ఇతరులు పాల్గొన్నారు...

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు



**అడవిదేవులపల్లి, 04డిసెంబర్(తరంగాలు):** ఫర్టిలైజర్ షాపులను మిర్యాలగూడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు భూక్యా దేవ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం అడవిదేవులపల్లి మండలంలోని పురుగు మందుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు మిర్యాలగూడ డివిజన్ భూక్యా దేవ్ సింగ్ ఆకస్మిక తనిఖీలు చేశారు.పురుగు మందుల నిల్వలు,బిల్లు పుస్తకాలు,రిజిస్టర్ లు పరిశీలించారు.నిబంధనల ప్రకారం పురుగు మందులు క్రయ విక్రయాలు జరపాలని,రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని పురుగు మందుల దుకాణాదారులను ఆదేశించారు.ఎవరైనా నిబంధనలు పాటించనిచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.యాసంగి వరి నారు మడి యాజమాన్యం గురించి రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,ఏఈఓ మహేష్ నాయక్,రావుల నరేష్, తదితరులు ఉన్నారు.

## హరీష్ రావు ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయడం సరైంది కాదు

**సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి,04డిసెంబర్,(తరంగాలు ):** మాజీ మంత్రి హరీష్ రావు పొ అక్రమ కేసులు బనాయించి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయడం వంటి కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు హరీష్ రావుపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదంటూ అలాగే హరీష్ రావు ఉద్యమాలు చేసి ఎన్నో కేసులు ఎన్నో త్యాగాలు చేసి ఈ తెలంగాణ సాధించిన వారిలో ముఖ్య నాయకుడన్నారు.నేడు తప్పుడు కేసులతో ఆయన గౌరవాన్ని దెబ్బ తీయడం సరికాదని సూచించారు.ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,ముఖ్య నాయకులు పాల్గొని నిరసన తెలిపారు.

# చట్ట సభల్లో మహిళలతోపాటు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**-ఢిల్లీలో సోషల్ జస్టిస్ సదస్సుకు హాజరైన ఎంపీ వద్దిరాజు**





**న్యూ ఢిల్లీ, 04డిసెంబర్,తరంగాలు** చట్టసభల్లో మహిళలతో పాటుగా బీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోడీ ఓబీసీకి చెందిన వారే అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఆలిండియా ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యాన ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ లో 3వ జాతీయ సదస్సు జరిగింది.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై,ఆ తర్వాత విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో ఓబీసీలు,ఇతర వర్గాల వారందరికి సముచిత గౌరవం దక్కిందని,సామాజిక న్యాయం లభించిందని చెప్పారు.అందుకు భిన్నమైన పాలన ఇప్పుడు తెలంగాణలో కొనసాగుతున్నదని, మంత్రివర్గంలో బీసీలు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ లు మాత్రమే ఉన్నారన్నారు.కాంగ్రెస్ ఏడాది పాలన గడిచినా కూడా మంత్రిమండలిలో ఇంకా 6 ఖాళీలు అలాగే ఉండిపోయాయని, వీటిని మున్నూరుకాపు, యాదవ, ముదిరాజ్,ముస్లిం, లంబాడీలతో భర్తీ చేయకపోవడం తీవ్ర విచారకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.మహిళా బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందినా కూడా జనగణన,కులగణన పూర్తై ఓబీసీ బిల్లు పాసైన తర్వాతే చట్టసభలలో మహిళలతో పాటుగా రిజర్వేషన్స్ అమలు కావలసి ఉంటుందని వివరించారు.సామాజిక న్యాయ సాధనకు, అన్ని రంగాలలో న్యాయమైన హక్కులు, వాటా దక్కించుకునేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడుతాయన్నారు.వీటిలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించడం,ఓబీసీలను మరింత సంఘటితం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# నిరుద్యోగ యువతకు ఎగ్ కార్ట్స్ పథకం

**నెక్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**





**వరంగల్,04డిసెంబర్, (తరంగాలు) :**
నిరుద్యోగ యువతకు ఊపాధి కల్పన దిశగా ఎగ్ కార్ట్స్ పథకం ఎంతగానో దోహద పడుతుందని నెక్ జోనల్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు.బుధవారం వరంగల్ ఓ సిటీలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమంలో ప్రదీప్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రదీప్ రావు సుమారు 50 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఎగ్ కార్ట్స్ స్కీం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించుటకు ఈ స్కీం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.లబ్ధిదారులందరూ ఈ స్కీంను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు.

# అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు,04డిసెంబర్,(తరంగాలు):**
రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ,అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయార్థ హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్,మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

# జిల్లాలో మంత్రి ఉన్నారా?






**-మీ అసమర్ధతతో వరంగల్ అభివృద్ధి కుంటు పడింది**
**ఏడాది పాలన పై ప్రశ్నిస్తున్న ప్రజలు**
**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):**
వరంగల్ జిల్లాలో అసలు మంత్రి ఉన్నారా? అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రశ్నించారు.బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్యారంటీల గారడీని,6 అబద్దాలు 66 మోసాలను ఎండగడుతూ,కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా రంగశాయిపేట మహంకాళి ఆలయం నుంచి పోచమ్మమైదాన్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,జిల్లా యాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా,తూర్పు నియోజకవర్గం యాత్ర ప్రముఖ్ తాబేటి వెంకట్ గౌడ్,జిల్లా,డివిజన్ నాయకులతో కలిసి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.అనంతరం పోచమ్మ మైదాన్ బహిరంగ సభలో వారు మాట్లాడుతూ అభివృద్ధిని పట్టించుకోని స్థానిక మంత్రి గాలికి వదిలేసిన పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం, వారి చావులు ఉత్సవం,యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం విజయం,వారికి సంకెళ్లేయడం ఉత్సవం,రైతులను మోసం చేయడం విజయం,వారికి ఉరితాళ్లేయడం ఉత్సవం,ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయం, వారి కన్నీళ్లు ఉత్సవం,ఇండ్లు ఇస్తమని మోసం చేయడం విజయం,ఉన్న ఇండ్లు కూల్చడం ఉత్సవం,రుణమాఫీ చేస్తమని మాట తప్పడం విజయం,అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవం, ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా?-అని ప్రశ్నించారు.ప్రజల చావులు,గోసలే ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలని మండిపడ్డారు.మహిళలకు మహాలక్ష్మి పథకం కింద సంక్షేమం అందిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అమలు అసాధ్యమని తెలిసినా మోసపూరిత హామీలను ఇచ్చి వాటి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేస్తుందో ప్రజలకు అర్థమవుతోందన్నారు. తాము అమలు చేయలేమని తెలిసినా ఎన్నికలలో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అవి అయిపోగానే మరో ఎన్నికల్లోనూ అవే హామీలతో గారడీలు చేస్తూ ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నారని అన్నారు.ఇది ప్రజలకు అర్థం కావడంతో వారి ముందు దోషుల్లా నిలబడుతున్నారని ధ్వజమెత్తారు.హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో అమలు కాని హామీలనిచ్చి రాష్ట్రాల ప్రగతి పథాన్ని దివాళా దీశారని విమర్శించారు.ఇది ఆయా రాష్ట్రాల ప్రజలను దారుణంగా మోసం చేయడమేనని,ఇలాంటి నైతికత లేని రాజకీయాలకు పేదలు,యువత,రైతులు, మహిళలు మొదలైన వారు బాధితులవుతున్నారని వాపోయారు.ఈ వర్గాలకు అందాల్సిన ప్రయోజనాలను తిరస్కరించడంతోపాటుగా అమల్లో ఉన్న పథకాల ద్వారా అందాల్సిన లబ్ధిని అందించకుండా వాటిని కూడా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.అధికారం కోసం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారమని చెప్పి తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిండు దగాకోరు రేవంత్ అని కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు తులం బంగారం ఏమైందంటూ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నిలదీసి..ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, నియోజకవర్గ యాత్ర సహ ప్రముఖ్ బైరి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాళ్, పైర్ల ఆనంద్,మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్,కాసు శిల్ప,గోవింద్ సింగ్,భరత్ వీర్, రాష్ట్ర,జిల్లా నాయకులు,బిజెపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు,బీజేవైఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# రోశయ్య వర్ధంతి మహాసభలకు తరలివెళ్ళిన ఆర్యవైశ్యులు




**జఫర్గడ్ డిసెంబర్ 30 (తరంగాలు):**
ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ఒక చరిత్ర కలిగిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి మహా సభలకు జఫర్ గడ్ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.బుధవారం హైదరాబాద్ లో హైటెక్ సిటీలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి సభలకు మండలశాఖ వైశ్య సంఘం అధ్యక్షులు రేవూరి రమేష్ నేతృత్వంలో తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం హాలులో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఈ సందర్భంగామాట్లాడుచూ రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.15 సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యదేనని కొనియాడారు.ఈ కార్యక్రమాంలో సంఘం నాయకులు గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ ,దొడ్డ రమేష్ ,శ్రీనివాస్ ,అంచూరి యుగెందర్ దాంశెట్టి సోమేశ్వర్ బజ్జూరి సుధీర్ బజ్జూరి సంతోష్ సంతోష్ శ్రీనివాస్ పూర్ణ చందర్ రాజు శ్రీధర్ రమేష్ అనిల్ వెంకన్న రవి సుదం రాజు రామయ్య హరి శంకర్ పూర్ణచందర్ రాజయ్య పట్టురి కృష్ణ వేణు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల ను పరిష్కరించాలి

**-గజ్జెల రామ్ కిషన్**



**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రాంకిషన్,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.పంచాయతీ కార్యదర్శుల సమస్యలలో ప్రధాన సమస్యలు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన జే పి ఎస్ లను రెగ్యులరైజేషన్ చేయుటకు,ఒపీస్ ల జీతాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించాలని,అర్హులైన ఓ పి ఎస్ ల ను జేపీఎస్ లగా కన్వర్షన్ చేయాలని,గ్రామ పంచాయతీలలో గత 15 నెలలుగా పెండింగ్లో ఉన్న చెక్కులను విడుదల చేయుటకు, గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తానని ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని వారన్నారు.ఇట్టి కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గా జే.వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం,టిఎన్జి ఓస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్,పంచాయతీ కార్యదర్శులు సంఘ నాయకులు కిరణ్,రాజు, విజేందర్,వీరేష్,సురేష్,అనిల్, అనిల్ కుమార్ పాల్గొన్నారు

# గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి**



**వరంగల్ ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):**
గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షెడ్యూల్ ప్రకారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32 వ డివిజన్ ఎస్ఆర్ తోటలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ బత్తిని రమాదేవి గర్భిణీ ఆహ్వానం సి.బి ఈవెంట్ నిర్వహించి గర్భిణీ స్త్రీలు గర్భిణీగా ఉన్నప్పటినుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరంల వరకు పోషణ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గర్భిణీ 180 ఐరన్ టాబ్లెట్లు, రక్తహీనత నివారణకు, గర్భిణీకి, పుట్టబోయే బిడ్డకు ధనుర్వాత నివారణకు రెండు టీ సూదులు తీసుకోవటము,కనీసం నాలుగు సార్లు పరీక్షలు చేయించుకోవటం తోపాటు ఐరన్ కలిగిన నువ్వులు,బెల్లము,ఆకుకూరలు, పండ్లు పాలు, కూరగాయలు మొదలగు ఆహార పదార్థాలు తీసుకొని ప్రతి గర్భిణీ మూడు కిలోల బరువు గల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత,ఆయా శిరీష,అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**నల్లబెల్లి,04డిసెంబర్,తరంగాలు:**
నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన గజ్జి బాబు (55) తన ఇంటి వద్ద నుండి మంగళవారం ఉదయం 10 గంటలకు వారి వరి పొలము కోయించడానికి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం భోజన సమయానికి రాలేదు. బాబు కొడుకు సుమన్ ఫోన్ చేయగా ఫోను లిఫ్ట్ చేయలేదు.సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి సుమన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వారి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తన తండ్రి గురించి వెతకగా అతని జాడ లభించలేదు.తిరిగి బుధవారం రోజున ఉదయం ఏడు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చూడగా తన తండ్రి బావి మొరం గడ్డకు కొద్ది దూరంలో మలవిసర్జనకు వెళ్ళి ఉదయం నుండి అన్నం తినక నీరసంతో లేవలేక క్రిందపడి చనిపోయినాడని అలాగే తన తండ్రి మరణం పై ఎవరి మీద ఎలాంటి అనుమానం లేదని అన్నారు.మృతుడి కుమారుడు సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పి లక్ష్మారెడ్డి తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు







**-విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి**

**పెద్దవంగర,04డిసెంబర్,(తరంగాలు):** మండల విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు .ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తుందన్నారు.గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తొర్రూరు మండల కేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు.తొర్రూరు మండల కేంద్రంలో గల మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో విద్యుత్ శాఖ తొర్రూరు డిఈ మధుసూదన్, ఏడిఈ చలపతిరావు తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎంమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు.లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు.గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి,రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.విద్యుత్ శాఖ సమీక్షలో పెద్దవంగర ఏఈ రాంబాబు,చిన్నబజారు ఏఈ మహేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,నెహ్రూ నాయక్,విజయపాల్ రెడ్డి,గోపాల్,విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు,వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి క్రీడా కప్ 5 కె రన్ ను విజయవంతం చేయాలి

**-టీపిసిసి,అధికార ప్రతినిధి,ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్**



**మహబూబాబాద్,04డిసెంబర్,(తరంగాలు):** ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కె రన్ ను విజయవంతం చేయాలని టీపిసిసి,అధికార ప్రతినిధి, మహబూబాబాద్ ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ గౌడ్ కోరారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలో ఏర్పాటు సమావేశంలో బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా నేడు (గురువారం) ఉదయం మహబూబాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి క్రీడా కప్ 5 కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని యువతీ, యువకులు,సామాజిక కార్యకర్తలు ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుండి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్,అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం,వాకింగ్, జాగింగ్ ,పరుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి,సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని,ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**-ముగిసిన సెర్ప్ విఓల అంతర్గత ఆడిట్**

**-వివో ఆడిట్ ను పరిశీలించిన డీపీఎం దయాకర్**



**వర్ధన్నపేట ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** గ్రామైక్య సంఘాల సహాయకులు వివో రికార్డుల నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని డిఆర్డిఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సీఈఓ మేడం ఆదేశానుసారం డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న వివోల అంతర్గత ఆడిట్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం దయాకర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే వర్ధన్నపేట మండలంలోని 15 వివోలను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు జరిగిన ఆరు నెలలకు సంబంధించిన లావాదేవీల రసీదు,ఓచర్ సపోర్ట్ బిల్లులతో పాటు పలు రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు.ఆడిట్లో గుర్తించిన లోపాలను జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు నివేదికలను అందజేయడం జరుగుతుందన్నారు.రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు దిద్దుబాట్లు పొరపాట్లు పునరావృత్తం కాకుండా వివోఏలు తగు జాగ్రత్త వహించాలని సూచించారు.లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ ఆడిట్ పరిశీలనలో ఏపిఎం వేణు సీబీఓ ఆడిటర్ వెంకట్,సీసీలు గోలి కొమరయ్య,టి. రమేష్,వివో ప్రతినిధులు భాను,స్వప్న,ఎలేంద్ర, రజిత,వివోఏలు జ్యోతి,శోభ,స్రవంతి,రమ్య,శిరీష, మంజుల,విజయ,రాణి, కంప్యూటర్ ఆపరేటర్ మురళి,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కృపకు భక్తులంతా పాత్రులు కావాలి





**-ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా**

**-హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మాలదరణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు**

**-నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూర్,04డిసెంబర్,(తరంగాలు):** అయ్యప్ప స్వామి కృపకు భక్తులంతా పాత్రులు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణంలోని హరిహర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలదారణ భక్తులు నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, అభిషేకాలు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోకి వస్తున్న ఎమ్మెల్యేకు వేద పండితులు మంత్రోత్సరనాలు, పూర్ణకుంభాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ప్రజలంతా సర్వ దోషాలు పోయి సుఖంగా ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, నియోజకవర్గ ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటూ ఆకాంక్షించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా కృషి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, ఆలయ అర్చకులు,అయ్యప్ప స్వామి భక్తులు,, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అల్లకొండ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా అల్లకొండ కుమార్ ఎన్నికయ్యారు.రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు గత మూడు నెలల క్రితం ఎంతో ఉత్కంఠ భరితంగా పార్టీ బలోపేతం కోసం యువజన కాంగ్రెస్ ను రాష్ట్రంలో పటిష్టం చేయుట కొరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో అల్లకొండ కుమార్ ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి యువజనులందరూ యూత్ కాంగ్రెస్ సభ్యులుగా చేరి నా గెలుపుకు నాకు సహకరించిన యువజన కార్యకర్తలకు నాయకులకు మేధావులకు అనుబంధ సంఘాల అధినేతలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు మహిళలకు విద్యార్థులకు అందరికీ మరియు ఈ ఎన్నికల్లో నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించి నటువంటి కాంగ్రెస్ పార్టీ మేధావులకు నాయకులకు నా హృదయపూర్వక నమస్కారాలు ధన్యవాదాలు తెలియజేశారు.

# వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థులు



**నర్సంపేట ఆర్సి,04డిసెంబర్,తరంగాలు:** నర్సంపేట శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు స్థానిక అటవీశాఖ వారు నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ వారు నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వన్యప్రాణి సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి,గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రీనా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణం రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని రక్షించకుంటే మానవ మనుగడకే ప్రమాదం ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.పర్యావరణాన్ని కాపాడినట్లైతే అది తిరిగి మనల్ని కాపాడుతుందని వివరించారు.స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని అదేవిధంగా వన్యప్రాణులను కూడా సంరక్షించాలని కోరారు.ప్రతి ఒక్కరు ఇంటి చుట్టు పక్కల ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని సూచించారు.

# సీఎం రేవంత్ పాలనలో జోడెద్దులుగా అభివృద్ధి, సంక్షేమం

**-సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన**



**హనుమకొండ,04డిసెంబర్, (తరంగాలు):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో,సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దులుగా పయనింపజేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు. బుధవారం 43వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 3కోట్ల 11 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు.దశలవారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్,సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి కానీ,తన డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కనంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను మా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్,హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం,ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని,సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు.మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం అని దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే,స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ విక్టర్,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ప్రకాష్,డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గంట నరేందర్ రెడ్డి, కొమురెల్లి యాదవ్,సుభాకర్,యూత్ నాయకులు శివరాంకృష్ణ, బాబ్జి,నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ లేబర్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బస్కె రాజేందర్



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)** హన్మకొండ జిల్లా కు కోత్తగా వచ్చిన డిప్యూటీ లేబర్ కమిషనర్ ను కలేక్టర్ ఆఫీసు తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు బస్కెరాజేందర్ తో మల్లక్ పల్లి మాజీ సర్పంచ్ మంద ఆరోగ్యం

## పంబ ఆరాట్ మహోత్సవానికి పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆహ్వానం

**ఆహ్వానించిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ స్వాములు**



**నల్లబెల్లి, 04డిసెంబర్,తరంగాలు:** నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహోత్సవ కార్యక్రమానికి బుధవారం నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆహ్వానించారు.అయ్యప్ప స్వామి భక్తునిగా గత 21 సంవత్సరాలుగా పంబా ఆరాట్ మహా అన్నదాన ( పంబా సద్ది) కార్యక్రమానికి దాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్,అధ్యక్షులు సైప సురేష్,కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,ఇతర ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..

# మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయి





**-జిల్లా జడ్జి రమేష్ బాబు**

**వరంగల్ ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని జిల్లా జడ్జి రమేష్ బాబు అన్నారు.అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు హన్మకొండ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో దివ్యాంగుల వారోత్సవాలలో సెలబ్రేషన్స్ లో భాగంగా బుధవారం హన్మకొండలోని స్పందన మనో వికాస కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లల హక్కుల కోసం అవగాహన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు.పిల్లలు డాన్సులు,పాటలు పాడి అతిథులను అలరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి రమేష్ బాబు,విశిష్ట అతిథిగా క్షమ దేశ్ పాండే,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ హనుమకొండ,వరంగల్ జిల్లా జడ్జి సాయి కుమార్,ప్రత్యేక ఆత్మీయ అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు.జిల్లా జడ్జి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని మానసిక దివ్యాంగులు అయిన చిన్నారులకు ఎలాంటి అవసరాలు ఉన్నా వారికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటామన్నారు.వారి గుర్తింపు కార్డులు,పెన్షన్ కార్డుల ప్రక్రియ సులభతరం చేయాలని కలెక్టర్ కు,సంబంధింత అధికారులకు డి.ఎల్,ఎస్.ఏ తరపున లెటర్ పెడతామని తెలిపారు.అతిథులు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని దివ్యాంగుల సంస్థలన్ని నేడు ఒక వేదిక పైకి వచ్చి వారి సమస్యలు వివరించినప్పుడు ఫలితాలు బాగుంటాయని,వారికి ఓర్పుతో విద్యని నేర్పుతూ మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తున్న సంస్థలని అభినందించారు.దివ్యాంగుల సేవ దైవసేవ అని ప్రతి ఒక్కరూ ప్రేమతో వారికి సహాయ సహకారాలు అందించాలని వారికి అందరిలా అన్నీ హక్కులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఆడి,పాడి అలరించారు. జిల్లా జడ్జిగారు రమేష్ బాబు,జడ్జి క్షమా దేశ్ పాండే,జడ్జి సాయి కుమార్,డాక్టర్ అనితా రెడ్డి,అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ మదన్ కుమార్, అశోక్ రెడ్డి,సుచరిత,వసుధ, హరిత,రాజేందర్ రెడ్డి,డాక్టర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యత కోసం కృషి చేస్తా

**-ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతాం**

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు**



**వర్ధన్నపేట ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** మాదిగల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జన్ను రాములును ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(మాస్) జన్ను రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేంత వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని తెలిపారు.రాష్ట్రంలోని సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ప్రజాక్షేత్రం వైపు నిలబడతానని అన్నారు.తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,ఆటో యూనియన్ అధ్యక్షులు చీటూరి ఏలియా, బిసి నాయకులు భాస్కర్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బొక్కల ప్రభాకర్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రి భాను ప్రసాద్ విజయం





**-బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**

**వర్ధన్నపేట ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పత్రి భాను ప్రసాద్ ఘన విజయం సాధించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట మండలంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను ప్రసాద్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్,మంచాల రామకృష్ణ, నాయకులు శ్రీపాద సతీష్,బండారి సతీష్,మహిళా నాయకురాలు తీగల సునీత, నాంపల్లి రవీందర్, సిలువేరు శ్రీధర్, విలాసారాపు వెంకట్,షబ్బీర్,తూల్ల రవి,అన్వర్, బెజ్జం పాపారావు, సూరారాపు నిరంజన్,కొండేటి సుధాకర్, కొండేటి మధుకర్, తుమ్మల యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI: TELTEL/2022/83463

# నిబంధనలు సడలించి తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఖాసిం డిమాండ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కొణిజర్ల: నిబంధనలను సడలించి తడిసిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విక్రయించేందుకు కలాల్లో ఆర పోసిన ధాన్యం రెండు రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షానికి తడిసిపోయింది.సింగరాయపాలెం సిద్ధిక్ నగర్ గుబ్బగుర్తి గ్రామాలలో బుధవారం పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పెట్టుబడి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.నిబంధనల పేరుతో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేయడం వల్ల రైతులకు యువర్ నష్టం వాటిల్లిందన్నారు.రైతు ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.నిబంధనలతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యం మొత్తాన్ని కింటా ?3000 కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండించినప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం విచారకరమన్నారు. కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వలన ధాన్యం తడిసిపోయిందన్నారు.రైతులు పండించిన పంట ఆరబోసుకునేందుకు గ్రామాల్లో కనీసం వసతి సౌకర్యాలు లేవన్నారు.లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని చెప్పే ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా కనీసం 100 బస్తాలు కొనుగోలు చేసిన దాఖలాలు లేవు అన్నారు.జిల్లా ఉన్నతాధికార స్పందించి వెంటనే కొనుగోళ్లలో వేగం పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అలవాల శ్రీను.కంకణాల రామ నరసయ్య. కొత్తపల్లి సత్యనారాయణ. కంకణాల లక్ష్మి కంకణాల బాబు తది తరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)**
సి ఐ టి యు-కే వి పి ఎస్ హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర భారత రాజ్యాంగ పై సవాల్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెమినార్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షత న కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ కెవిపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరు అయి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం, లౌకిక,ప్రజాస్వామ్య అందించాలని రూపొందించిన మన భారత రాజ్యాంగ 1949 నవంబర్ 26న ఆమోదించబడి ప్రాథమిక హక్కులని తెలియజేయడం కోసం ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల ప్రజలందరికి యొక్క హక్కులు కాపాడడం కోసం నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలి అని ఈ దేశంలో ప్రజలు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల వ్యవస్థలో ఇప్పటికీ అనేక రకాల వివక్షత రూపాలు ప్రేమ వివాహం చేసుకున్న దళిత మహిళలు, దళితులపై,అత్యాచారాలు దాడులు,కుల బహిష్కరణలు,కుల కట్టుబాట్లు,దేశంలో నిరంతరం ఏదో ఒక రకమైన మతపరమైన,కుల పరమైన,ప్రాంతం పరమైన మనిషిని మనిషిగా చూడలేని వ్యవస్థ లో ఉన్నామని గత పది సంవత్సరాలు బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కులం పేరుతో మతం పేరుతో దాడులు చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ యొక్క కార్యక్రమాలు భారతీయ పౌరులకి పౌరుని యొక్క విధులలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అధికరణలో మనుషులంతా సమానమే అనే 3,5 వరకు ప్రాథమికుల హక్కుల అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా భారత



రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత దళితులుగా,కార్మికులుగా మనందరిపై ఉన్నదని వారు అన్నారు అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన వాళ్ళం అవుతామని వారు కోరారు సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలో ఉన్న ముఖ్యమైన అతి ప్రాథమికమైన అంశాలని 75 సంవత్సరాలుగా నిరక్షరాస్యులుగా నిర్భాగ్యులుగా ఆర్థిక పునాది లేని వారిగా ఉన్న ప్రజలకి తెలియక పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని వ్రాసిన ప్రపంచ మేధస్ కలిగిన వ్యక్తి అంబేడ్కర్ అని అక్కడికి వెళ్లి కలవండి అని కోరగా గాంధీ విదేశీ పర్యటన తిరిగి వచ్చి నిర్మాణ సభ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది నాడు 395 ఆర్టికల్ 22 భాగాలుగా 9 షెడ్యూల్స్ కలిగిన తర్వాత జరిగిన మార్పులు ఇప్పటికీ 13 సార్లు సవరించడం జరిగింది. 2006 జూన్ 6న నాటికి 44 ఆర్టికల్స్ 12 షెడ్యూల్లో తోపాటు 26 భాగాలు ఏర్పడ్డాయి భారతదేశపు మారిన శాసనం చాలా ముఖ్యమైనది మూడు నాలుగు భాగాలుగా చాలా ప్రాథమిక గలవి మూడు ఐదు భాగాలలో పౌరుల ప్రాథమిక హక్కుల గురించి ప్రభుత్వాలు సాధించాల్సిన లక్ష్యాల గురించి వివరించి ఈ రెండు భాగాలు రాయబడినవి రాజ్యాంగానికి గుండెకాయ లాంటివి రాజ్యాంగంలో ప్రధానంగా ప్రవేశిక ప్రాథమిక ఆదేశిక సూత్రాలు రిజర్వేషన్లకి సంబంధించిన శాసనాలు దేశంలో సర్వసత్య, సామాన్య, లౌకిక ,ప్రజాస్వామ్య ఇప్పటికీ స్వతంత్రం వచ్చిన నాటి నుంచి అమలు కాకపోవడంతో పాటు ఎలాంటి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం లేకపోవడం వల్ల వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అనేక రకాల వివేక్షిత రూపాలకి గురవుతున్నారు నిరంతరం రోజువారిగా ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక పట్టణంలో ఏదో ఒక మారుమూల ప్రాంతంలో అత్యాచారాలు దాడులు బహిష్కరణలు కులబహిష్కరణలు మతబహిష్కరణలు మతోన్మాదం పేరుతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనఅన్నారు. ఇప్పటికైనా రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులని పౌరుని యొక్క విధులని ప్రజాస్వామ్య పాలకవర్గ ప్రభుత్వాలలో ప్రభుత్వాలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కల్పించాల్సిన ఆర్థిక అవసరాలని విద్య వైద్యం అభివృద్ధి సంక్షేమ ఫలాల పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంకా ప్రజల్ని మోసం చేస్తూనే ఉన్నాయి. అందువల్ల వెనుకబడిన నిరక్షరాశులకి భారత రాజ్యాంగం ఏర్పడిన ఆడి నుండి జరుగుతున్న న్యాయ అన్యాయాలని స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాకోసం ప్రతి భారత దేశంలో ఉన్న పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం విద్యావంతులుగా మారడం కోసం నిరంతరం కృషి చేస్తుంది వివేక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సి ఐ టి యు శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి రజిత జీ డబ్లు ఎం సి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బారు పట్ల మహేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు,నాయకులు మంద మల్లేశం ఎర్ర నరేష్,బొంకూరి నాగరాజ్ సంఘాల రాజు,అన్వేష్ రోహిత్, సుజాత,శ్రీలత,సందీప్, బిక్షపతి, సురేష్,దేవమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణి

**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)**
కిషన్ పుర శ్రీ చైతన్య పాఠశాల వారు అమెరికాలో ప్రతి సంవత్సరం నిర్వహించే "నాసా కాంటెస్ట్ 2024-2025 " లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ గ్రూపులుగా విభజించి అంతరిక్షం పై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు పూర్తి చేసిన ప్రాజెక్ట్ లను అమెరికాలో గల " నాసా" సంస్థకు పంపించడం జరుగుతుంది. దీనిలో భాగంగా శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు "నాసా కిట్స్" ను ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ మంజుల చేతుల మీదుగా అందచేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే విద్యార్థులలో అంతరిక్షంపై అవగాహనను కల్పించే విధంగా ఉన్న ఈ కార్యక్రమాన్ని అభినందించ దగినదిగా పేర్కొన్నారు. నాసా కాంటెస్ట్ 2024-25 లో" ఈ పాఠశాలకు మొదటి బహమతి" రావాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుంచి నాసాకి ప్రాజెక్టులు



పంపించడం జరుగుతుందని గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా బహుమతిని అందుకుంటున్నామని అలాగే ఈ సంవత్సరం కూడా మంచి ప్రాజెక్టులను నాసా ఇన్చార్జి దత్త వాసు ఆధ్వర్యంలో నాలుగు ప్రాజెక్టులను పంపుతున్నట్టుగా తెలిపారు నాలుగు ప్రాజెక్టులు చాలా బాగా ఉన్నాయని వాటికి ఈ సంవత్సరం బహుమతి అందుకుంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్ ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు అకాడమిక్ డీన్ ప్రవీణ్ సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ నాసా ఇంచార్జ్ దత్త వాసు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్రం బీసీల లెక్కలు తేల్చాల్సిందే

**బీసీల జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ ఇవ్వాలి**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)**
కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 5వ తేది రోజున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి కాజీపేట్ రైల్వే స్టేషన్ నుండి బయలు దేరుతున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులకు జెండా ఊపే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రం త్వరలో చేపడుతున్న జనాభా లెక్కల్లో బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.దేశంలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు గణాంకాలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ,రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు.ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో బీసీలు లెక్కలు తీయడం జరిగిందని ఆ జనాభా లెక్కల ప్రకారం ఇప్పటికి రిజర్వేషన్ అమలవుతున్నాయని,దీనివలన బీసీ లకు తీరని అన్యాయం జరుగుతుంది అని అన్నారు.కేంద్రం ఖచ్చితంగా బీసీల లెక్కలు తీయాల్సిందేనని డిమాండ్ చేశారు. డిసెంబర్ 5వ తేదీ రోజున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్,బొస్క నాగరాజు,ముత్యాల సాయి గౌడ్, శ్రీకాంత్,మహేందర్,మహేష్, వినోద్,సాయి వరుణ్,అనిల్, తదితరులు ఉన్నారు.

# కోనాపురం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**తరంగాలు న్యూస్,చెన్నారావుపేట,04డిసెంబర్:**
చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో బుధవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఉప్పరపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం వైద్యధికారిని డాక్టర్ బి.రాధిక,ప్రాథమిక పశు వైద్య కేంద్రం చెన్నారావుపేట అధికారి డాక్టర్ జె.మంజిలాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో, గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ శిబిరానికి వచ్చిన 136 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంకు గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి జహంగీర్,కల్లేపు ప్రసాద్,ఎ రమేష్,బి లక్ష్మీనారాయణ,సిహెచ్ ప్రసాద్,బి మధుకర్, కె.రాజకుమార్,కోనాపురం,కాలనీ తండా,బాల్ నాయక్ తండా పాడి రైతులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొంగర సాంబయ్య



**తరంగాలు /సంగెం**
వరంగల్ అయినవోలు మండలం గ్రామంలోని గాదే ఏలియా గత పది రోల క్రితం అనారోగ్యంతో చనిపోయిన సందర్భంగా అయిన ఫోటో పూలదండ వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపిన సంగెం మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు కొంగర సాంబయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెన్నంటే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గాదే చిన్ని గాదె అనిల్ గాదె అశోక్ గాదే భాస్కర్ గాదే జేమ్స్ గాదే సుమన్ అనిల్ భరత్ అజయ్ కొంగర స్వామి అనిల్ శంకరయ్య తదిరలు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు న్యూస్,చెన్నారావుపేట,04డిసెంబర్:** మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.అలాగే పరిసరాలను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని,సూచించారు.విద్యార్థులకు అందించే ఫుడ్ పట్ల జాగ్రత్త వహించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ క్లస్టర్ ఇంచార్జి కేతేడి వీరారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,రజాకర్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో పర్యటించనున్న కేంద్ర బృందం

**- కేంద్ర బృందం పరిశీలనలో సంబంధిత జిల్లా అధికారులు,తహసీల్దారు సహకరించాలి**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 04 (తరంగాలు)** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం పి డి ఎల్ ఏ టీం విజిటింగ్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్ (విపత్తు అనంతరం అవసరాల అంచనా ) పై జిల్లాను సందర్శించడానికి 30 మంది కేంద్ర బృందం గురువారం జిల్లాను సందర్శించనున్నందున సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి కేంద్ర బృందం పర్యటన కై లైసెన్ ఆఫీసర్స్ నియమించుట,రూట్ మ్యాప్, తదితర ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు ఆయా శాఖలతో సమీక్షించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 మంది కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించనున్నందున వారిని 6 టీములుగా విభజించ ఒక్కో టీంకు ఒక్క తాహసిల్దార్, ఎంపీడీవోను లైసెన్ ఆఫీసర్స్ గా నియమించడమైనదని, కేంద్ర బృందం పరిశీలనలో సంబంధిత జిల్లా అధికారులు ,తహసీల్దార్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డి ఆర్ డి ఓ కౌశల్యదేవి, జెడ్పిసిఓ రామ్ రెడ్డి , సంబంధిత మండలాల తాసిల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు

**నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**నర్సంపేట ఆర్సీ, డిసెంబర్ 04(తరంగాలు):** నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల రాజు వరంగల్ జిల్లా కార్యదర్శి గా కొనసాగుతుండగా వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సూచన మేరకు పెండ్యాల రాజు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తున్నట్లు గురువారం జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ సమగ్ర కుల గణన అని అన్నారు. జనాభా ప్రాతిపదికన 56 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారమే సమగ్ర కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, కాసగాని అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు యాదవ్, జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, ఖానాపూరం మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఎకో పార్క్ ప్రారంభోత్సవం

**-ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 04 (తరంగాలు)** బుధవారం జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎకో పార్క్ ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి ప్రజాపాలన...ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా అటవీ శాఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు,జిల్లా కలెక్టర్,అటవీ అధికారి మొక్కలు నాటారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ స్థలం జిల్లాకు తలమానికమని రెవెన్యూ భూమి అని అప్పటి అధికారి వ్యక్తిగతంగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని భూ కబ్జా బారినపడకుండా కాపాడమని తెలిపారు.అటవీ భూమి అని తేలడంతో అధికారకంగా ప్రారంభించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎకో పార్కును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ఈ భూమి జిల్లాకు చాలా అవసరమని అభివృద్ధి చేయాలనే ఆలోచన నేటితో నేరవేరిందని తెలిపారు.ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలు వాకింగ్ చేయుటకు అందుబాటులోకి తెస్తామని అటవీ అధికారులు ఎలాంటి నియమ, నిబంధనలు విధించొద్దని ఆయన సూచించారు.171 సర్వే నంబర్ లోని ఈ భూమి 774 ఎకరాలున్నట్లు ఆయన తెలిపారు.ప్రయివేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లకుండా ప్రజల కోసం ఉపయోగకరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...ఎకో పార్కు విజియోగంలోకి రావడం చాలా సంతోషమని అన్నారు. ప్రజలు ప్రశాంతమైన పచ్చటి చెట్లు కలిగిన ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ చేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం అటవీశాఖ నిర్వహించిన పోటీల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఏమి కావాలను కుంటున్నారని అడుగగా కొందరు విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్లు కావాలనుకుంటున్నామని తెలిపారు.అమూల్య అనే విద్యార్థి ఎమ్మెల్యే కావాలనేది తన లక్ష్యమని చెప్పగా అభినందించారు.అలాగే అజయ్ అనే విద్యార్థి ఆర్మీలో ఉద్యోగం చేస్తానని చెప్పడంతో అందరూ చప్పట్లతో ప్రత్యేకంగా అభినందించారు.

# మాలలు మనువాదులయితే... మాదిగలు కమ్యూనిస్ట్ లా?

**-మాలలను మనువాదులనడం నీకు తగదు మందకృష్ణ**

**-మాలమహానాడు ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి అధ్యక్షులు కొట్టే సుధాకర్**



మాలలు మనువాదులయితే, మాదిగలు కమ్యూనిస్ట్ లా? అని మంద కృష్ణ ను మాలమహానాడు ఖమ్మం జిల్లాఅధ్యక్షులు కొట్టే సుధాకర్ ప్రశ్నించారు.మాలలు మనువాదులు అని మందకృష్ణ మాదిగ ఆరోపించటం సిగ్గుచేటని, అవగాహన లేకుండా మాట్లాడటం మంచిది కాదని, మాల కులాలు మనువాదులు కాదని వారు నిజమైన అంబేద్కర్, పూలే వారసులు అన్నారు.మంద కృష్ణ మాదిగ మాత్రం నిజమైన మనువాదని అందుకే పదేపదే బిజెపి అగ్ర నేతలను కలవడం జరుగుతుందన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద మతతత్వ పార్టీల పంచనచేరి వారుచెప్పినట్లు మాట్లాడుతుండు కాబట్టి మందకృష్ణ నిజమైన వారసుడని అన్నారు.మంద కృష్ణ మాదిగ గురించి మొత్తం తెలుసుకొని మాన్యశ్రీ కాన్షిరాం మంద కృష్ణ కి ఆపాట్మెంట్ కూడ ఇవ్వలేదు . తన పాలక వర్గాల,పార్టీల కమ్యూనిస్టుల తప్పుడు లెక్కలతో, ఆశాస్త్రీయ, నయాన వాదనలతో వివిధ పార్టీలను సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ వర్గీకరణ పేరుతో మాదిగ జాతిని వాడుకుంటున్నావు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద, మతవాద పార్టీల పంచన చేరి మాలలను మనువాదులు అనడం గొంగళి పై కూర్చొని బొచ్చు ఏరుకున్నట్టుంది అని ఎద్దేవా చేశారు. నువ్వు బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మిలాకత్ఐ ఇప్పుడు మాలలను మనువాదులని పేర్కొనటం అర్థరహితమన్నారు. వందల ఏళ్ల నుంచి కలిసిమెలిసి జీవిస్తున్న మాల,మాదిగల నడుమ మందకృష్ణ మాదిగ చిచ్చు పెడుతున్నాడని అన్నారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కారంచేడులో, చుండూరులో మాదిగలపై దాడులు జరిగినప్పుడు ఆనాడు మాలలే నాయకత్వం వహించారు. నువ్వెక్కడున్నావ్ మందకృష్ణ నీ వాళ్లను ఊతకోసకోసినప్పుడు నీవు ఏ పార్టీలో ఉన్నావు మరిచావా నీ బతుకు తెరువు కోసం మాదిగ అనే కులాన్ని వాడుకుంటున్నావు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే వివేక్ మూడు పార్టీలు మారిండు అని విమర్శించటం తగదన్నారు పార్టీలు మారిన కులం మారదు కదా అని గుర్తు చేస్తున్నాం. ఎస్సీ వెనుక బడిన కులాలను అభివృద్ధి లోకి తీసుకొని రావడానికి మాలలు వ్యతిరేకం కాదని, వారికీ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలని కోరుచున్నాము. మాలకులాల సంఖ్య రాష్ట్రము లో రెండవ స్థానం ఉందని, చెప్పడానికి, చూపించడానికి మా బల ప్రదర్శన కు ఈ సభను నిర్వహించామని అన్నారు. మాలలను కులపరంగా వ్యక్తిపరంగా ఇతర కులాల నాయకులను గౌరవించినట్టు గౌరవించాలని పేర్కొన్నారు. మాలల పైన పెత్తనం చేసినట్లు నియంతృతంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇన్చార్జి కొరివి దయానంద మాట్లాడుతూ మందకృష్ణ మాలలను మనువాదులు అనడం సిగ్గుచేటు ఇలాంటి పదజాలాలు మరొకసారి వాడితే సహించేది లేదని మాలలు ఎప్పుడైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీఅన్ని కులాలను కలుపుకొని రాజ్యాధికార దిశంగా ప్రయాణం చేస్తాం అని అన్నారు. వైరా నియోజకవర్గ ఇన్చార్జి దా మల్ల సత్యనారాయణ మాట్లాడుతూ మాలలు మనువాదులని మంద కృష్ణ మాదిగ అనడం సిగ్గుచేటని నేను దీనిని ఖండిస్తున్నాను అంటూ మాలలో ఎప్పుడైనా ఈ దేశాన్ని కాపాడుకునే విషయంలో ముందుంటారని మంద కృష్ణ మాదిగ లాగా మతన్వాదులు కాళ్లు పట్టుకొని బ్రతకాల్సిన అవసరం మాకు లేదని కులాల మధ్య చిచ్చు పెట్టి మంటకాగే అవసరం మందకృష్ణ మాదిగకు మాత్రమే ఉందని మాదిగలను మోసం చేస్తూనది మంద కృష్ణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల సుదర్శన్, కొరివి భాస్కర్ , పాల్గొన్నారు.

# ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం.

**-దాతలు సుంకరి సుప్రియ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నియమ నిష్ఠలతో మహాగణపతి హోమం అయ్యప్పకు పంచామృతాభిషేకాలు**



**నర్సంపేట ఆర్సి .డిసెంబర్ 4(తరంగాలు):** నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మా శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా 21 వ రోజు అన్నప్రసాద ఘనంగా జరిగింది. అన్నదాతలుగా నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి,న్యాయవాది సుంకరి సంతోష్ రెడ్డి తన సతీమణి సుప్రియ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఉదయం సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు మహా గణపతి హోమం చేసి అయ్యప్ప స్వామికి పాలు,పెరుగు, నెయ్యి, తేనే లతో పాటు పంచామృత అభిషేకాలు చేయాగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా,ఫ్రాన్స్ లు మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు చేపట్టారు.అలాగే వారితో పాటు మహా అన్నప్రసాద దాతలు బండారి సిరివెన్నెల ఆరుషి,మామిడి పద్మ సదానందం, దేసు రాధిక సంపత్,తాల్లపల్లి కల్పన రాము,కొప్పు సుమతీ సుధాకర్, అలేటి దైవిక్,చెలకలపల్లి శ్రీమాత రమేష్ దంపతులతో పూజలు నిర్వహించి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కలపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్, వజినపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాముల ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం, చింతల నిరంజన్,చిలువేరు వెంకటారాజం, మిడిదొడ్డి బాబురావు, భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,గురుస్వాములు సంజీవరావు, యాదగిరి,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి, ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ

**-బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సి,04డిసెంబర్,తరంగాలు:** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం,బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచన మేరకు నర్సంపేట నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై చార్జ్ షీట్ ను విడుదల చేశారు. అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం ముఖంగా డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు.ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరాగాంధీ,సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సపోటా,మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం,ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే ఖానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని తెలిపారు.నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్లపై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారు అని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని చెప్పారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేశారు కానీ ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనలా తయారైపోయిందని తెలిపారు.నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్,లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ,పాత నర్సంపేట,తెలంగాణ కాలనీ,వీటిని 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు.ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని డిమాండ్ చేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,అజ్మీర శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న,జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము,దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్,నియోజకవర్గ యాత్ర సహాప్రముఖ్,తడుక వినయ్ గౌడ్,నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్,బోడ బోల్యా నాయక్,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్,చెన్నరావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్,నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్,ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు,సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు,మండల నాయకులు,యువ మోర్చ నాయకులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9నుండి సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మె

**మండల ఎస్.ఎస్.ఏ జాక్ ప్రెసిడెంట్ నర్మెట్ట యాదగిరి**



**చెన్నారావుపేట, 04డిసెంబర్,(తరంగాలు):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి. కార్యాలయంలో మండల సమగ్రశిక్షా అభియాన్ జాక్ ఉధ్యోగులు సమస్యల పరిష్కారం కోసం మండల విద్యాశాఖాధికారి బైరి సరళ మేడం కి సమ్మె నోటీస్ ను అందజేయడం జరిగింది.అనంతరం జాక్ ప్రెసిడెంట్ యాదగిరి మాట్లాడుతూ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ,మినిమం టైం స్కేల్,ఉద్యోగికి జీవిత బీమా,ఆరోగ్య బీమా తదితర డిమాండ్లతో ఈ నెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాని పక్షంలో ఈ నెల 9 నుండి సమ్మె చేపడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల జాక్ ప్రెసిడెంట్ నర్మెట్ట యాదగిరి, జనరల్ సెక్రటరీ పోరిక సుజాత మరియు ఎస్.ఎస్.ఏ.జాక్ సభ్యులు స్వప్న, అశోక్,సంపత్,స్వామి,బాలు,శిల్ప,ఇందిరా,ఉమా, సరితా, భార్గవి స్వప్న,కమలా, సుమలత,రాజ్యాలక్ష్మి ,పల్లవి,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాక్సింగ్ అండర్ 19 విభాగంలో ఎంపికైన విద్యార్థిని చందన అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ,04డిసెంబర్ ,(తరంగాలు):** జాతీయస్థాయి బాక్సింగ్ అండర్ 19 విభాగంలో విద్యార్థిని చందన ఎంపికయ్యారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో 14వ డివిజన్ ఎనుమాముల సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన యాట చందన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అండర్ 19 బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థిని చందనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు క్రీడా సామాగ్రితోపాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇలాగే పట్టుదలతో పోటీ చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లి ఊరికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని చందన ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్,సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికొవెల శ్రీనివాస్,యాట వీరస్వామి,డివిజన్ యూత్ నాయకులు నీలం రాజేష్,దేశరాజు వెంకటేష్,సంగరబోయిన రాజేష్ ఖన్నా,మండల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం

- -ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- -వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్
- -తెలంగాణలో ప్రజా పాలన కాదు దౌర్భాగ్యపు పాలన సాగుతుంది
- -ఇచ్చిన హామీలను మరిచి సంబరాలు చేసుకోవడమా
- -మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్
- -కాంగ్రెస్ పార్టీవి వారంటీలు లేని ఆరు గ్యారంటీలు
- -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ
- -కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్








**వర్ధన్నపేట ప్రతినిధి ,04డిసెంబర్,(తరంగాలు):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేయడం పై ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేయడం జరిగిందన్నారు.అధికారంలోకి వచ్చే ముందు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.ఆటో కార్మికులకు 12 వేలు, మహిళలకు 2500,ఆసరా పెన్షన్ 4000, వికలాంగులకు 6000 అని ఇలా ఎన్నో అలవికాని హామీలను ఇచ్చి నేడు విస్మరించారని చెప్పారు.ఏం చేశారని ఉత్సవాలు చేస్తున్నారో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజాప్రతినిధి అనేది మరిచి ఇంకా పోలీస్ అధికారిగానే వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యకర్తలను సైతం గుర్తు పట్టలేని ఎమ్మెల్యే,పోలీస్ అధికారిగానే పని చేస్తూ కార్యకర్తలతో బిజినెస్ చేస్తున్నాడని ఆరోపించారు.పాలనను సైతం అధికారులను అడ్డుపెట్టుకొనే సాగిస్తున్నాడని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి పనులకే కొబ్బరి కాయలు కొడుతు శంకస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ వ్యాపార సంస్థల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే నాగరాజు నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలి అనే ఆలోచన మరిచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శలు గుప్పించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరడుతూ ఎమ్మెల్యే ను గ్రామాల్లోకి రానీయకుండా తరిమికొడుతామని హెచ్చరించారు.బీజేపీ నాయకత్వంతోనే మామునూరు ఎయిర్ పోర్ట్ సాధ్యం అయిందని, కాంగ్రెస్ పార్టీ నేతలు తామే ఎయిర్ పోర్ట్ సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని సంబరాలు చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.గడిచిన సంవత్సర కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాలను అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అబద్ధపు ప్రచారాలు చేసి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమం ఏదని ప్రశ్నించారు. యువతకు నిరుద్యోగ భృతి,రైతులకు రైతు బంధు, రెండు లక్షల రుణమాఫీ,వృద్ధులకు,వికలాంగులకు ఆసరా పెన్షన్ వంటి ఏ హామీని అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని దౌర్జన్యపు పాలన అని అన్నారు.ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని బ్లాక్ మెయిల్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నడుస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని,విద్యా వ్యవస్థ విచ్చిన్నం అయిందని,మార్పు పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.ప్రజా సంక్షేమం కోసం ఏ హామీలను అమలు చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు ప్రజల పక్షాన నిబడుతామని ప్రజా పోరాటాలు చేస్తాంమని తెలిపారు.పదేళ్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని,ఎయిర్ పోర్ట్ కోసం కుడా గతంలోనే రైతులను తమ భూములు ఇచ్చేందుకు ఒప్పించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దమ్ముంటే ముప్పై రోజుల్లో రైతులను ఒప్పించి భూములను స్వాధీనం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తే మూడు నెలల్లోనే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో విమానాలు ఎగిరేలా మేము చేసి చూపిస్తామన్నారు.కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని పీవీ నరసింహ రావు ఓడిపోయిన తరుణంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయలేదని,కానీ నేడు ఇచ్చిన మాట ప్రకారం ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు,ఎన్నికల ముందే 200 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి శంకుస్థాపన చేశామని, వాటినే తిరిగి ప్రారంభించి మేము నిధులు తెచ్చామని జబ్బలు చరుచుకోవడం సిగ్గుచేటన్నారు.విలీన గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేపించడం జరిగిందని,ప్రణాళికతో డబుల్ లైన్ రోడ్డు పనులు చేపించామన్నారు.సంక్షేమ పరంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ఏ ఒక్క హామీ అమలు కాలేదని,దౌర్భాగ్యమైన పాలనతో యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తాముని తెలిపారు.గురువారం ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయం నుండి మడికొండ వరకు యాత్ర ముగింపు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపడుతున్నామని,2000 మందితో చేపడుతున్నామని,అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పేందుకు బీజేపీ ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు.వారంటీ లేని ఆరు గ్యారంటీలు ఇచ్చిందన్నారు.సంవత్సరం లోనే లక్ష కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో యాత్ర కో ప్రముఖ్ బన్న ప్రభాకర్,పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు తిరుపతి రెడ్డి,కుందూరు మహేందర్ రెడ్డి,జడ సతీష్,పట్టాపురం ఏకాంతం గౌడ్, రాయపురపు కుమారస్వామి,యాత్ర జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,కొండేటి సత్యం,మహేష్,నాంపల్లి యాకయ్య, ఐత రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.




## నేను ఆ బ్యాచ్ కాదు..

### నెటిజన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన నిధి అగర్వాల్

బాలీవుడ్ నుంచి చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో సినిమాలు చేసిన విషయం తెలిసిందే.. అలా వచ్చిన వారిలో నిధి అగార్వల్ ఒకరు. బాలీవుడ్ లో మున్నా మైఖేల్ అనే సినిమాలో నటించింది ఈ అమ్మడు. ఆతర్వాత 2018లో వచ్చిన సవ్యసాచి సినిమాతో తెలుగులోకి అడుగుపపెట్టింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్య తమ్ముడు అఖిల్ తో కలిసి సినిమా చేసింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నిధి తన అందాలతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఈ చిన్నదనికి వరుస అవకాశాలు వచ్చాయి. అలాగే తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంది. తమిళ్ లో శింబు, జయం రవి సరసన సినిమాలు చేసింది ఈ అమ్మడు. అలాగే మహేష్ బాబు మేనల్లుడు అశోక్ సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో అవకాశం అందుకుంది. హరిహరవీరమల్లు సినిమాలో ఈ ముద్దుగుమ్మ నటిస్తుంది. ఇదిలాఉంటే తాజాగా నిధి అగర్వాల్ నెటిజన్ కు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చింది. సోషల్ మీడియాలో నెటిజన్స్ తో మాట్లాడింది ఈ అమ్మడు. నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలోనే 'మీకు తెలుగు వచ్చా మేడమ్?' అని ఓ నెటిజన్ అడగ్గా దానికి నిధి అగర్వాల్ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నాకు తెలుగు వస్తుందండీ.. ఎందుకు మీకు ఆ డౌట్ ? 'అందరికీ నమస్కారం' అని చెప్పే బ్యాచ్ కాదు నేను' అనిచెప్పుకొచ్చింది నిధి అగర్వాల్. అలాగే ప్రభాస్ రాజా సాబ్ సినిమా సెట్ లో ఫన్నీ మూమెంట్స్ ఉన్నాయి అని తెలిపింది. అలాగే పవన్ కళ్యాణ్ గురించి చెప్పండి అంటే.."చాలా మంచి వారు. ఆయన ఓ లెజెండ్, పవర్‌ఫుల్ కళ్లు.. ఇలా ఆయన గురించి చాలా చెప్పొచ్చు. ఒక్క మాటలో అంటే కష్టం" అని తెలిపింది నిధిఅగార్వల్.




## జాట్ మాస్ ఫీస్ట్
## గోపీచంద్, సన్నిడియోల్ ఇంట్రెస్ట్ న్యూస్

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. బుధవారం సాయత్రం 4:05 గంటలకు ఎక్సైటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

## వైరల్ అవుతున్న కీర్తి సురేష్ పెళ్లి కార్డు.

అందాల భామ కీర్తి సురేష్ పెళ్లికూతురు కాబోతుంది. ఈ ముద్దుగుమ్మ పెళ్లి కోసం ఆమె అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కీర్తిసురేష్ ఆంథోనీ అట్చి ను వివాహం చేసుకోనుంది. కీర్తిసురేష్, అతను చాలా కాలంగా ఫ్రెండ్స్. ఆతర్వాత ప్రేమలో పడి.. ఇప్పుడు పెళ్లిపీటలు ఎక్కనున్న. తాజాగా వీరి పెళ్లి తేదీ ఫిక్స్ అయ్యింది. డిసెంబర్ 12న గోవాలో వీరి వివాహ వేడుకలు జరగనున్నాయి. ఈ పెళ్లివేడుకకు కొద్దిమంది అతిథులు, సన్నిహిత కుటుంబం, స్నేహితులు మాత్రమే హాజరుకానున్నారని తెలుస్తుంది. కీర్తి పెళ్లికి సంబంధించిన వివాహ ఆహ్వాన పత్రం బయటకు వచ్చింది. వివాహం వ్యక్తిగత వేడుకగా జరుగుతుందని, అందరి ప్రార్థనలు, ఆశీస్సులు ఉండాలని పత్రికలో పేర్కొన్నారు.ఇంజనీర్ అయిన ఆంథోనీ ఇప్పుడు పూర్తి స్థాయి వ్యాపారవేత్త అయ్యాడు. అతనికి కేరళలో ఆస్పెరోస్ విండోస్ సొల్యూషన్స్ ఉంది. ఇటీవలే కీర్తి తిరుమల శ్రీ వారిని దర్శించుకుంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాగే పెళ్లి గురించి అప్డేట్ కూడా ఇచ్చింది. కీర్తి వెంట ఆమె తండ్రి సురేష్ కుమార్, తల్లి మేనకా సురేష్, సోదరి రేవతి సురేష్ కూడా తిరుపతికి వచ్చారు.. ఇదిలా ఉంటే 12వ తేదీ ఉదయం హిందూ సంప్రదాయ ఆచారాల ప్రకారం వివాహం జరుగుతుందని తెలుస్తోంది. ఈ వేడుకలో కీర్తి హిందూ తమిళ బ్రాహ్మణ స్టైల్ డ్రెస్‌లో కనిపించనుందని సమాచారం. అతిథులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ కూడా ఉండనుంది. సాయంత్రం మరో ఫంక్షన్ కూడా ఉండనుంది. ఇక రాత్రి క్యాసినో నైట్ పార్టీతో వివాహ వేడుకలు ముగుస్తాయి రీసెంట్ గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆంథోనీతో ఉన్న ఫోటోను షేర్ చేసి కీర్తి పెళ్లి వార్తలపై స్పందించింది. ఇది 15 ఏళ్లుగా కొనసాగుతున్న బంధమని స్పష్టం చేసింది. కీర్తిసురేష్ తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. తెలుగులో మహానటి చిత్రానికి గానూ కీర్తి ఉత్తమ నటిగా జాతీయ అవార్డును కూడా అందుకుంది. ఈ ముద్దుగుమ్మ బేబీ జాన్‌తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేయబోతుంది.





## శోభిత.. చైతూ పెళ్లికి గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీరే...!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితతో జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది. ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్..ఉపాసన, మహేశ్ బాబు..నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై-శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ. 2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**